కేసీఆర్‌ను కలిసిన కార్పొరేటర్

ఉప్పల్, మార్చి 4 : మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్‌పార్టీ అధినేత కేసీఆర్‌ను సోమవారం చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కలిశారు. స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

నాలా ఆక్రమణపై ఫిర్యాదు

మేడ్చల్,మార్చి 4 : నాలాను కబ్జా చెర నుంచి విడిపించాలని మేడ్చల్ పట్టణానికి చెందిన వెంకటేశ్ తానీల్దార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. మేడ్చల్ పట్టణంలోని సర్వే నంబర్ 266లోని 9 ఫీట్ల నాలాను ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని ఆరోపించారు. ఈ నాలా ఆక్రమణ కారణంగా భవిష్యత్‌లో వర్షాలు కురిసినప్పుడు సమీపంలో ఉన్న ప్రాంతం ముంపునకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సర్వేయర్‌తో సర్వే చేయించి, నాలా ఆక్రమణ తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కీసర బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయండి

- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడండి
- అధికారులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశం

కీసర, మార్చి 4: కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు తగిన ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం కీసరగుట్టలోని కల్యాణ మంటపంలో కీసరగుట్ట జాతర కోఆర్డినేషన్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు.. కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా జరుగుతున్న జాతర వేడుకలను మంట కలుపుతున్నారని అన్నారు. జాతర సమయంలో విద్యార్థులకు, యూత్‌కు క్రీడలు నిర్వహించేవారని, దాంతో పాటు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసేవారని, ఈ సంవత్సరం వాటిని ఏర్పాటు చేయకుండా కీసరగుట్ట ఆనవాయితీని పూర్తిగా దెబ్బతీస్తున్నారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఈ విషయంపై స్పందించకుండా సరే లే అన్న విధంగా సమాధానం చెప్పి తప్పించుకున్నారు. పాసుల విషయంలో కూడా పరిమితి విధించాలని చాలా మంది సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఈ సంవత్సరం మొత్తం 5 క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని,

కీసరగుట్టలో నిర్వహించిన జాతర కోఆర్డినేషన్ సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

14 ఏరియాల్లో పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి స్కీం కింద ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఈ సంవత్సరం బస్సులను చాలా నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. సుమారు 300 బస్సులను నడపడానికి సిద్ధంగా ఉన్నామని సికింద్రాబాద్ మేనేజర్ భీమ్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. విద్యుత్ విషయంలో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఆ శాఖకు సంబంధించిన అధికారులు తెలిపారు. మెడికల్ క్యాంపులు, పారిశుద్యం విషయంలో తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, అడిషనల్ కలెక్టర్‌లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తోటకూర వజ్రేష్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, డీసీపీ పద్మజారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి, కీసరగుట్ట వంశపారంపర్య ధర్మకర్తలు తటాకం రమేశ్, తటాకం నారాయణశర్మ, తటాకం వెంకటేశ్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వామివారిసేవలో ఎమ్మెల్యే, కలెక్టర్

కీసరగుట్ట జాతర కోఆర్డినేషన్ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి పూర్ణకుంభంతో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈవో నరేందర్‌లు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణమందిరంలో వారిని ఆలయ చైర్మన్ శాలువాతో సత్కరించి వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి 98 అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్‌లో..

మల్కాజిగిరి: ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. ప్రజల నుంచి డ్రైనేజీ, నీరు, టౌన్ ప్లానింగ్, టాక్స్, ఇంజినీరింగ్, యూసీడీ, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, అల్వాల్‌లో ప్రభుత్వ భూమి కబ్జా, చెరువుల్లో గుర్ర పు డెక్క, కుక్కల బెడద, బీబీఆర్ గార్డెన్ నుంచి పంచశీల కాలనీ వరకు ఉన్న రోడ్డులో డివైడర్లు ఏర్పాటు చేయాలని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు.ఈ ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ

కలెక్టరేట్‌లో ప్రజల నుంచి వినతులు అందుకుంటున్న డీఆర్ఓ హరిప్రియ

కార్యక్రమంలో అల్వాల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శ్రవణ్, మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, కార్తిక్ గౌడ్, ఆంథోని, రవికిరణ్, వెంకటేశ్, మాధవ్, మాణిక్యరెడ్డి, మహేందర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, దేవేందర్, సుజాత, కరుణ , తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరలో ఎమ్మెల్యే మల్లారెడ్డి , తదితరులు

మేడ్చల్ రూరల్,మార్చి 4: మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా సోమవారం కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. జాతర సందర్భంగా స్వామివారి కల్యాణం, అగ్ని గుండాలు, ఒగ్గుకథలు నిర్వహించి, బోనాల ప్రదక్షణ చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వైస్ ఎంపీపీ వెంకటేశ్, మాజీ సర్పంచ్ మహేందర్, నేతలు శ్రీశైలం యాదవ్, హరత్ రెడ్డి, యాదవసంఘం సభ్యులు పాల్గొన్నారు.

గౌడవెల్లిలో..

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో సోమవారం మల్లన్న జాతరను యాదవులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం, అగ్నిగుండాలు జరిపి, సాయంత్రం మహిళలు బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నేతలు శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు..

కీసర: కీసరదాయరలో మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన ప్రత్యేక పూజలకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి.. స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సత్కరించారు.

పెద్దచెరువును సందర్శించిన జడ్సీ

పెద్దచెరువును పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి

ఉప్పల్/రామంతాపూర్, మార్చి 4 : రామంతాపూర్ పెద్దచెరువును ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ మేరకు చెరువును పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెరువు సంరక్షణకు చేపడుతున్న చర్యలు, పారిశుధ్యం, దోమల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీ జి.ఆంజనేయులు, ఈఈ నాగేందర్, ఏసీపీ టౌన్‌ప్లానింగ్ ఎంవీ వెంకటరమణ, డీఈఈ చందన, ఎంటమాలజీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పిస్తాం

దినకర్‌నగర్ కాలనీలో పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేర్ శాంతి

మల్కాజిగిరి, మార్చి 4: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం దినకర్‌నగర్ కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీల్లో అధికారులతో కలసి కార్పొరేటర్ పాదయాత్ర చేసి.. సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరడంతో అధికారులతో సర్వే చేయించి కొత్తగా ఆధునిక డ్రైనేజీని ఏర్పాటు చేస్తామని అన్నారు. సీసీ రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, దోమల నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డీఈఈ రంజిత, ఏఎంహెచ్ఓ నిర్మల, శానిటరీ సూపర్‌వైజర్లు ప్రభాకర్, చెందు, వాటర్ వర్క్స్ అధికారి శేఖర్, ఇమ్రాన్, మల్లేష్‌గౌడ్, వీణ, అరుణ్, పోచయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ విద్యార్థినికి ఆర్థిక సాయం

రామంతాపూర్, మార్చి 4 : రామంతాపూర్ మధురానగర్‌లో నివాసముంటున్న కలిగొట్ల శ్రీకృతికి పాఠశాల బుక్స్ కోసం సనాతన వైదిక బ్రాహ్మణ సంఘం రూ.12 వేల చెక్కును సోమవారం సంఘం అధ్యక్షుడు పాలపర్తి లక్ష్మీ నారాయణ,సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది లక్ష్మీమోహన్, ఇతర సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా పేద బ్రాహ్మణ విద్యార్థులకు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృతికి చెక్కును అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, లక్ష్మీమోహన్

త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలి..

మల్లాపూర్, మార్చి 4 : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ఎన్ఎఫ్‌సీ ఆర్ ఓబీ (రైలు ఓవర్ బ్రిడ్జి) పనులు, అలాగే.. అశోక్‌నగర్ ప్రధాన రహదారి కోసం మంజూరైన హెచ్ఆర్‌డీసీ పనులను వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాల కోసం ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం వాహనాల రద్దీ పెరగడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని, దీంతో బ్రిడ్జి పనులను వేగంగా చేపట్టాలని అన్నారు. అదే విధంగా అశోక్‌నగర్ నెహ్రూనగర్ ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మారిందని.. మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే.. డివిజన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, మ్యాన్‌హోల్ నుంచి తీసిన మట్టిని ఎత్తడంలో అధికారులు ,సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారిని



మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

గాడిలో పెట్టాలని కోరారు.

ఘనంగా భ్రమరాంబ కేతమ్మ స్వామివారి కల్యాణం



మల్లికార్జునస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం

కీసర, మార్చి 4: చీర్యాల్ చౌరస్తాలోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. స్వామివారిని ఊరేగింపుగా తీసుకొచ్చి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి సేవకు పాత్రులయ్యారు. అంతకు ముందు ఈ ఆలయంలో అగ్నిగుండాలు, నాగవెల్లి పటం వంటి కార్యక్రమాలను నిర్వహించారు.

అభిషేకం ..

చీర్యాల గంగా భ్రమరాంబిక సమేత మల్లిఖార్జునస్వామివారిని మాజీ మంత్రి బాబుమోహన్ దర్శించుకొని అభిషేకం చేశారు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, వేదపండితులు బాబుమోహన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

ప్రజా పాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4 : ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారు ఏమైన తప్పులు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ...

మేడ్చల్: మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పౌర సేవా కేంద్రాన్ని ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి తెలిపారు. గతంలో ఐటీ పార్కు నిర్మాణం కోసం మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమిపూజ చేసిన సంగతి విధితమే. అదే స్థలంలో పనులు ప్రారంభించడానికి సీఎం వస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్,రమేశ్, హన్మంత్‌రెడ్డి, భూపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 4 : సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ వసుపతి రమేశ్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 13వ వార్డులో సోమవారం కౌన్సిలర్ పర్యటించి జీరో కరెంట్ బిల్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ విద్యుత్ ఏఈ శ్రీనివాస్, కాలనీ వాసులుపాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో నిర్మించే ఇండ్లకు నంబర్లు కేటాయించం

జవహర్‌నగర్, మార్చి 4: ప్రభుత్వ భూములను పేద ప్రజలకు అమ్ముతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో నూతనంగా నిర్మించే ఇండ్లకు నంబర్లు కేటాయించమని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశా రు. జవహర్‌నగర్‌లోని సర్వే నంబర్లు: 244-249, 426,436, 442-467,473, 479-492, 494, 497, 510-521, 523-527, 584, 606/2, 607-610లలో నిర్మాణాలు చేపట్టిన ఇండ్లకు ఇంటి నంబర్లు కేటాయించమని తెలిపారు. కలెక్టర్ ద్వారా నో ఆబ్జెక్షన్ ధ్రువీకరణ పత్రం తీసుకువస్తే ఇంటి నంబర్లుకేటాయిస్తామని పేర్కొన్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

ఘట్‌కేసర్,మార్చి4: మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరానుఅందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డులో సోమవారం 100కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫారంను ఆమె ప్రారంభించారు కార్యక్రమంలో కౌన్సిలర్ నఫీన్ సుల్తాన, విద్యుత్ శాఖ ఏఈ సతీష్, వార్డు నాయకులు సిరాజ్, ఆయూబ్ పాల్గొన్నారు.

ఐటీ పార్కు స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు

మేడ్చల్ రూరల్, మార్చి 4: గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్ల కోయ శివారులోగల ఐటీ పార్కు స్థలాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈనెల 9న ఐటీ పార్కు నిర్మాణ పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని, అందుకుగాను స్థల పరిశీలన చేశామని ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి తెలిపారు. గతంలో ఐటీ పార్కు నిర్మాణం కోసం మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా భూమిపూజ చేసిన సంగతి విధితమే. అదే స్థలంలో పనులు ప్రారంభించడానికి సీఎం వస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్,రమేశ్, హన్మంత్‌రెడ్డి, భూపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి కృషి:ఎమ్మెల్యే

మౌలాలి ఇండస్ట్రియల్ ఏరియాలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 4: పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మౌలాలి ఇండస్ట్రియల్ ఏరియా కార్యాలయంలో ఐలా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, వాటర్ వర్క్స్, ఇంజినీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ ఏరియాకు అనుకున్న ఉన్న శ్రీకాలనీ పరిసర ప్రాంతాల్లో నీటి కాలుష్యం, గాలి కలుషితం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలుష్యనివారణకు చర్యలు తీసుకోవాలని, ఖాళీ ప్రదేశాల్లో మురుగునీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నాలా ద్వారా మురుగునీటితో పాటు వర్షనీరు ప్రవహించేమాదిరిగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా కమిషనర్ తుల్యా నాయక్, ప్రాజెక్ట్ ఇంజినీర్ అనిల్‌కుమార్, చైర్మన్ సత్యనారాయణ రాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజేందర్, వాటర్ వర్క్స్ డీజీఎం అశిత, మేనేజర్లు వేణుగోపాల్ నాయుడు, వేణుగోపాల్, ఇంజినీర్లు శ్రీకాంత్, స్రవంతి, ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ చైర్మన్ సుహర్ లత, నాయకులు రావుల అంజయ్య, మురుగేశ్, ఇబ్రహీం, రఫీక్, నయీమ్, సూర్యప్రకాష్, చందు, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆనంనద్‌బాగ్‌లోని రిషి దవాఖానలో చికిత్స పొందుతున్న మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు హలీం తల్లిని ఎమ్మెల్యే పరామర్శించారు.ఈకార్యక్రమంలో మురుగేశ్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి

నేరేడ్‌మెట్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవనం కోసం స్థలం కేటాయించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ కోరారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలో సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. 2013లో నేరేడ్‌మెట్ వాజ్‌పేయినగర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించారని , కానీ ఇప్పటి వరకు కళాశాలకు సొంత స్థలం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ కళాశాలకు సొంత స్థలం కేటాయించేలా కృషి చేయాలని , విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. గతంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చిన ప్రకారం అదనపు గదులకోసం రూ.1.10 కోట్లు మంజూరు చేశారని, ముఖ్యంగా టాయిలెట్స్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పించడం సంతోషంగా ఉందని కళాశాల విద్యార్థులు అన్నారు.ఎమ్మెల్యేను కలిసినవారిలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు, తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బ్రిజేశ్ , డాక్టర్ రమేశ్, చంద్రయ్య, జగన్, రవీందర్‌ఉన్నారు.

కూలీ అదృశ్యం

మేడ్చల్, మార్చి 4: ఓ కూలీ అదృశ్యమయ్యాడు.ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మూడు రోజుల క్రితం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నుంచి సోమారం గ్రామ సమీపంలోని కాల్వ పనులు చేయడానికి 8 మంది వచ్చారు. అయితే ఈనెల 2న పని ముగించుకొని, రాత్రి 8 గంటలకు నివాస స్థలానికి చేరుకున్నారు. 3న ఉదయం లేచి చూసే సరికి 8 మందిలో మై లారపు వెంకటేశ్వర్‌రావు(63) కన్పించ లేదు. తోటి కూలీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT : SIRCILLA

I.A.No. 409 of 2023
In
O.S.No. 24 of 2018

Between:-
Ranganayakula Bhargavee & 20 others ...Pet/Plaintiffs
AND
Ranganayakula Purushothm & others ...Respt/Defendants

To,
Sriperambaduru Ravi, S/o late Venkat Swamy, age: 45 years, r/o H.No. 4-7-15/31/1, Street No.5, Raghavendra Nagar Colony, near Vijayanthi Talkies, Nacharam, Hyderabad 500076.

Take notice that the above named plaintiffs have instituted the above suit against the Respt/Defendant No. 1 & other seeking partition of the agricultural lands bearing Sy.Nos. 782, 783 and 784 measuring Ac: 0-10, Ac: 2-31 and Ac: 2-11, situate at Sircilla Town. You being class II heir of Ranganayakula Singaiah the above I.A No. 409/2023 has been filed for your inpleadment in the above case as proposed defendant No. 21, the same stands posted on 6-03-2024 for hearing.

You are hereby required to be present on 06-03-2024 either personally or through your counsel before the aforesaid court at 10:30 AM failing which the matter will be heard in your absence and appropriate orders be passed by the Hon'ble court

" By order of the Court "

Sd/- **G. Bhaskar Reddy** B.Com., LL.B
Advocate. Siricilla. Cell: 98666 82343

PUBLIC NOTICE

General public are hereby informed that my client Pokala Manoj S/o P.Shankar, R/o H.No.5-5-24, Priya Delux Road, Sri Ram Nagar Colony, Kamareddy, is intending to purchase of the property H.No.1-95, on plots bearing.No. 11 and 12 in survey.No. 94/C, ad measuring 242 Sq.yds or 202.30 Sq.mtrs situated at village Kompally, Mandal Quthbullapur Mandal, Medchal Malkajgiri Dist from V.Chandramouli S/o Papaiah, R/o: H.No.1-95, Saibaba Nagar, Kompally for a valid consideration, this is to inform the general public and all concerned, if anybody have objections, financial institutions etc., if entered into prior agreements, deed or deeds with the above said person, the objection will be raised within ten days(10 days) from the date of